బుధవారం
8 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:83
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..
Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

## వలస కార్మికులకు ఊరట

5 కేజీల గ్యాస్ సరఫరా రెట్టింపు

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశం


2 లో

## తిరుగు ప్రయాణమైన ఆర్టెమిస్

వ్యోమగాములకు ట్రంప్ అభినందనలు
మానవసహిత సుదూర ప్రాంత అంతరిక్ష యాత్రగా రికార్డు




వాషింగ్టన్, ఏప్రిల్ 7: భూమి నుంచి అ త్యంత సుదూర ప్రాంతానికి చేరిన మాన వ సహిత అంతరిక్ష యాత్ర 'ఆర్టెమిస్ 2' తిరుగు ప్రయాణం మొదలైంది. నాసా చేపట్టిన ఈ మిషన్ 1970 అపోలో 13 నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యోమగాముల బృందానికి అభినందనలు తెలిపారు. వ్యోమగాములు చరిత్ర సృష్టించారని అమెరికాకు అపారమైన గౌరవాన్ని తీసుకువచ్చారని కొనియాడారు. ఈ వ్యోమనౌక చంద్రుడి అవతలి వైపు వెళ్లినప్పుడు ఎలా అనిపించిందని ట్రంప్ ప్రశ్నించారు. పైలట్ విక్టర్ గ్లోవర్ స్పందిస్తూ పరిశీలనలను నమోదు చేస్తూనే, దేవుడిని ప్రార్థించామన్నారు. ఈ యాత్రలో మరిచిపోలేని సంఘటన ఏమిటని అడగ్గా మరో వ్యోమగామి రీడ్ వైస్‌మాన్ స్పందిస్తూ అధ్యక్షుడి నుంచి సర్‌ప్రైజ్ కాల్ రావడం ప్రత్యేకమన్నారు. 1970 అపోలో 13 కూడా

వివరాలు 2లో..

# సౌర విద్యుత్‌పై ప్రధాన దృష్టి

- రాయలసీమలో భారీ ప్రాజెక్టులు- మరో 39.436 కోట్లతో కొత్త ప్రాజెక్టులు- ఎస్ఐపిబి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి : సౌర విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చందబాబు నాయుడు సూచించారు. మంగళవారం జరిగిన 16వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా రు. 39,436 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 1,11,278 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకుగాను అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా రాయలసీమ జిల్లాల్లో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు. అలాగే ఉత్పత్తికి అనుగుణంగా విద్యుత్ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేందుకు ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉందని అధికారులు సిఎంకు వివరించారు. ఇలా ఉత్పత్తి చేసిన విద్యుత్ను రాష్ట్ర, కేంద్ర గ్రిడ్లకు అను సంధానం చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. రాజస్థాన్లో సౌర విద్యుత్ను తయారుచేస్తున్నా, పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితులు అక్కడ ఉన్నాయని, రాష్ట్రంలో అలాంటి పరిస్థితులు రాకూడదని చంద్రబాబు అన్నారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో కూడా పెట్టుబడులు వచ్చేలా చూడాలన్నారుఆధనిక భద్రతా ప్రమాణాలు పాటించాలిరాష్ట్రంలో ఏర్పాటుచేసే పరిశ్రమల్లో అత్యాధునిక భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని సిఎం నిర్దేశించారు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నా తట్టుకునేలా ఈ ప్రమాణాలు ఉండాలని అన్నారు. ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ వంటి పరిశ్రమలు వస్తున్నందున సేఫ్టీ మరింతగా ఉండాలన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన బాణాసంచా పేలుళ్ల ఘటనలను ప్రస్తావిస్తూ ప్రమాణాల విషయంలో రాజీ ఉండరాదని చెప్పారు. ఇప్పటివరకు అనుమతులు పొందిన, ఒప్పందాలు కుదిరిన ప్రాజెక్టులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ఎస్ఐపిబి సమా వేశాల్లో అనుమతి పొందిన, భాగస్వామ్య సదస్సులో ఒప్పం దాలు కుదుర్చుకున్న పరిశ్రమలపై దృష్టి పెట్టి అవి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని నిర్దేశించారు. ఇప్పటివ రకు రు. 20.74 లక్షల కోట్ల పెట్టు బడులకు ఒప్పందాలు చేసుకోగా, 23. 55 లక్షల

వివరాలు 2లో..

# ఇరాన్‌కు కాళరాత్రి ప్రాణాలిస్తాం!

ఈ రాత్రి అక్కడి నాగరికత అంతం
47 ఏళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడతాం
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు
అణు బాంబు ప్రయోగిస్తారా? అనే అంశంపై వైట్‌హౌస్‌లో చర్చ..
గుప్పుమంటున్న వార్తలు
48 గంటలపాటు బయటకు
రావద్దు: భారతీయులకు అడ్వైజరీ




వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 7: అగ్రరాజ్య అధినేత డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. ఇరాన్‌కు విధించిన 48 గం టల గడువుకు ముందే, ఆ దేశ ఆదాయానికి ఆయువుపట్టున ఖర్గ్ దీవిపై దాడులకు దిగారు. అలాగే, ఇరాన్‌పై అమెరికా అణు బాంబు ప్రయోగిస్తుందా? అనే అంశంపైనా వైట్‌హౌస్ నుంచి వార్తలు గుప్పుమంటున్నాయి. అయితే, దీనిపై అధికార ప్రకటన ఏమీ లేదు. మరోవైపు, 'ఇరాన్ నాగరికత మంగళవారం రాత్రితో అంతం కాబోతున్నది.ఇక ఆ నాగరికతను ఎప్పటికీ, ఎవరూ పునరుద్ధరించలేరు' అంటూ ట్రంప్ 'ట్రూత్ సోష ల్' వేదికగా హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఆ దేశంలో 47 ఏళ్లుగా సాగుతున్న దోపిడీ, అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడతామని స్పష్టంచేశారు. తాను వినాశనాన్ని కోరుకోవడం లేదని, కానీ.. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే అది తప్పేలా లేదని రాసుకొచ్చారు. ఇరాన్‌లో పూర్తిస్థాయి అధికార మార్పు రావా లని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.తెలివిమంతులు, తీవ్రవాద వైఖరి అవలంబించని నేతలు అధికారంలోకి రావాలని తాము ఆకాంక్షిస్తున్నామని వివరించారు. ఇరాన్ ప్రజలు గొప్పవారని, వారిపై దేవుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచ చరిత్రలోనే ఇది కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని జోస్యం చెప్పారు. 48గంటల్లో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే, ఆ దేశంలోని వంతెనలు, విద్యుత్ ప్లాంట్లను పేల్చివేస్తామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే.ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు కంటే ముందే ఖర్గ్ దీవిపై భీకర దాడి మొదలైంది. ఇరాన్ ఆదాయానికి ప్రధాన వనరైన చమురు నిక్షేపాల దీవి ఖర్గ్‌పై మంగళవారం అమెరికన్ సైన్యం దాడులు ప్రారంభించింది. ఒకేసారి సుమారు 50 చోట్ల పేలుళ్లు సంభవించాయి. ట్రంప్ మునుపటి గడువు ప్రకారం.. అగ్రరాజ్యం హెచ్చరికలకు లోబడి ఇరాన్ మంగళవారం రాత్రి 8 గంటల (ఈస్ట్ టైమ్) కల్లా హోర్ముజ్ జలసంధి తెరవాల్సి ఉందికాల్పుల విరమణకు కూడా

వివరాలు 2లో..

# అమరావతికి ప్రత్యేక పోలీసు వ్యవస్థ

నివేదిక రూపకల్పనకు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లకు ఆహ్వానం
భూమిని నగదుగా మార్చడంపైనా అధ్యయనం

అమరావతి : రాజధాని అమరావతి రాజధానికి ప్రత్యేక పోలీసు వ్యవస్థను ఏర్పా టు చేసేదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాలనాపరమైన వ్యవస్థీకృత ఏర్పాట్ల కోసం సమగ్ర నివేదిక తయారు చేసేందుకు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను ఆహ్వానించింది. అమరా వతి స్వయం పాలక సంస్థగా మారిన తరువాత దానికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయించే అంశంపై నివేదికను సిద్ధం చేయాలని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్లో ఉన్న చట్టాలను పరిశీలించి మెరుగైన పద్ధతులకు సూచనలు చేయాలని టెండర్

వివరాలు 2లో..

# రుషికొండ'పై మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం

## మంత్రివర్గ ఉపసంఘం

అమరావతి : విశాఖపట్నం రుషికొండ భవనాల వినియోగంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం 5వ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం వివరాలను మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిస్తూ.. గత

వివరాలు 2లో..



## ఎయిరిండియా
# టికెట్ల ధరల పెంపు

ప్రయాణికులపై ఇంధన సర్‌ఛార్జీల వడ్డన




న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణ టికెట్లపై ఫ్యూయల్ సర్‌ఛార్జీలను పెంచుతున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. టికెట్లపై కనిష్ఠంగా రూ. 299 నుంచి గరిష్ఠంగా రూ. 899వరకు పెం చింది. డొమెస్టిక్ ప్రయాణికులకు బుధవారం నుంచి, అంతర్జాతీయ ప్రయాణికులకు ఏప్రిల్ 10 నుంచి ఈ చార్జీలు వసూలు చేస్తామని తెలిపింది0 కి.మీ. వరకు రూ. 299, 501 నుంచి 1000 కి.మీ. వరకు రూ. 399, 1001 నుంచి 1500 కి.మీ. వరకు రూ. 549, 1501 నుంచి 2000 కి.మీ. వరకు 749, 2వేల కి.మీ. పైబడిన

వివరాలు 3లో..

# శబరిమలపై సుప్రీం విచారణ

మహిళల ప్రవేశంపై కోర్టుకు కేంద్రం నివేదికవివక్ష లేదన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాలలో మహిళలపై వివక్ష, మత స్వేచ్ఛ పరిధికి సంబంధిం చిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం మంగళవారం నుంచి తుది విచారణను ప్రారంభించింది. కేంద్రం సుప్రీంకోర్టుకు తమ వివరణను సమర్పించింది. ప్రాచీనకాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలకు అనుగుణంగానే మహిళలకు శబరిమల ప్రవేశంపై నిషేధం విధించామని, దీనికి సంబంధించిన వివక్ష ఏమీ లేదని కేంద్రం తరఫునసుప్రీంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు.ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలను కొనసాగించాలని సుప్రీంకోర్టును తుషార్ మెహతా కోరారు. సీజేఐ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం శబరిమల మహిళల ప్రవేశంపై దాఖలైన పలు పిటిషన్ దారుల వాదనలను వింటోంది. శబరిమలలోకి 10 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి.

## పినరయి
# గాడ్‌ఫాదర్ మోదీ!

కేరళం సీఎం రోల్ మోడల్ జ్యోతిబసు, సోమనాథ్ ఛటర్జీ కాదు
మోదీ, అమిత్‌షానే ఆయనకు రోల్ మోడల్
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, : కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ప్రధాని నరేంద్ర మోదీనే గాడ్‌ఫాదర్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అనేక విషయాల్లో మోదీని సంప్రదించే విజయన్ నిర్ణయాలను తీసుకుంటున్నారని ఆరోపించారు. వారిద్దరి మధ్య చీకటి

వివరాలు 2లో..

## సౌర విద్యుత్‌పై ప్రధాన దృష్టి

మొదటి పేజీ తరువాయి

మందికి ఉపాధి లభించనుందని వివరించారు31 ప్రాజెక్టులకు అనుమతితాజా ఎస్ఎల్ సి సమావేశంలో 31 ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వగా, అందులో విద్యుత్ రంగంలో ఎనిమిది పెట్టుబడులకు రు. 12,552 కోట్ల వ్యయంతో 69,070 మంది ఉపాధి లభించనుందని అధికారులు వివరించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగంలో రు.18,210 కోట్లతో 11 పెట్టుబడులు, పర్యాటక రంగంలో రు. 200.15 కోట్లతో రెండు పెట్టుబడులకు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రు. 1,222 కోట్లతో రెండు పెట్టుబడులకు, పరిశ్రమలు కామర్స్ రంగంలో 7,251 కోట్లతో ఎనిమిది పెట్టుబడులకు ఆమోదం తెలిపారు.

## తిరుగు ప్రయాణమైన ఆర్టెమిస్

మొదటి పేజీ తరువాయి

ఎన్నడూ చూడని దృశ్యాలను తాము చూశామని అ ద్భుతంగా అనిపించిందన్నారు. మిషన్ పూ ర్తయిన తరువాత వ్యోమగాములను వైట్‌హౌస్‌లో కలుస్తానని ట్రంప్ పేర్కొన్నారు.

## రుషికొండ'పై మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

4 సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై ఈ సమావేశంలో సమీక్షించినట్లు చెప్పారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే దిశగా చర్చలు జరిగాయని తెలిపారుసిఆర్‌జెడ్ నిబంధనల ప్రకారం కొండ పైభాగంలో 2,400 చదరపు మీటర్లు, కొండ కింద భాగంలో మరో 2,400 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉన్నట్లు కమిటీ గుర్తించిందన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా ఈ భవనాలను సరైన పద్ధతిలో వినియోగించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. భవనాల నిర్వహణకు తాజ్, లీలా, ఫెమా, వంటి అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ముందుకొచ్చే ఇతర సంస్థలకు అవకాశం కల్పించే అంశాన్ని చర్చించినట్లు చెప్పారు. నిర్వహణ, విద్యుత్ బిల్లుల కోసం నెలకు రూ.25 లక్షలు చెల్లించాల్సి వస్తుందని వెల్లడించారు. ఈ అంశాలపై తుది నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించి, ఆయన అనుమతితో మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని

### ఎయిరిండియా

## టికెట్ల ధరల పెంపు

మొదటి పేజీ తరువాయి

ప్రయాణ టికెట్లపై రూ.899 చొప్పున ఫ్యూయల్ సర్‌ఛార్జీ వసూలు చేయనున్నారు. పశ్చిమాసియా యుద్ధం, చమురు ధరల పెరుగుదల విమానయాన రంగంపై పడింది.

### వ్యాయామం ద్వారా

## ఒత్తిడిని తగ్గించుకోవచ్చు

. మెడికవర్ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




విజయనగరం , : విజయనగరం మెడికవర్ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐ.సి.యు స్పెషలిస్ట్ డాక్టర్ ఏ. జగదీశ్వరరావు, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ కె. తారక కిరణ్, మెడికవర్ సెంట్రల్ హెడ్ పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన (హెల్త్ టుగెథర్ స్టాండ్ విత్ సైన్స్ ) నినాదంపై వైద్యులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని వైద్యులు సూచించారు. ముఖ్యంగా మానసిక ఒత్తిడి (మెంటల్ స్ట్రెస్ ) పెరిగిపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దానిని తగ్గించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఒత్తిడి లేని జీవనం కోసం ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు వహించాలని, పోషక విలువలతో కూడిన మంచి డైట్ పాటించడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేసుకోవచ్చని వివరించారు. ప్రజలందరూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# ఇరాన్‌కు కాళరాత్రి ప్రాణాలిస్తాం!

మొదటి పేజీ తరువాయి

అంగీకరించాల్సి ఉంది. భారత కాలమాన ప్రకారం బుధవారం ఉదయానికి ఆ గడువు ముగుస్తుంది. ఒకవేళ జలసంధి తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను, వంతెనలను ధ్వంసం చేస్తామనేది ట్రంప్ హుకుం. కానీ, ఇంతలోనే ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఖర్గ్‌పై వైమానిక దాడులను ఉధృతం చేశారుదీంతో దీవిపై దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దాడులతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రపంచ ఇంధన మార్కెట్ తీవ్ర ఆందోళన నెలకొంది. ఒకవేళ ఖార్గ్ దీవి పూర్తిగా ధ్వంసమైతే, ఇరాన్ ఆర్థికంగా కోలుకునేందుకు కొన్ని దశాబ్దాల సమయం పడుతుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.దీవి ఇరాన్ రత్నకిరీటం..ఇరాన్ నుంచి 26 కి.మీ, హోర్ముజ్ జలసంధికి వాయువ్యంగా 483 కి.మీ దూరంలోని లోతైన సముద్ర జలాల్లో ఖర్గ్ దీవి ఉంది. దీవిపై 24 ఇ7 ఇరాన్ సైన్యం నిఘా ఉంటుంది. ఇతర దేశాలకు దీవిలో ప్రవేశం నిషేధం. దీవికి ఇరాన్ రత్న కిరీటం అనే పేరుంది. ఆ దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతయ్యే చమురులో దాదాపు 90 శాతం చమురు దీవి నుంచే ఉత్పత్తి అవుతుంది. దీవి వెంట లోతైన సముద్ర జలాలు ఉండటంతో యుద్ధ ట్యాంకర్ల ప్రవేశం సులభం. అమెరికన్ సైన్యం ఈ అవకాశాలన్నింటినీ వినియోగించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే, అమెరికా దీవిని పూర్తిగా తుడిచిపెట్టేసే అవకాశం ఉంది. ఇరాన్ ప్రధాన ఆర్థిక మూలాన్ని దెబ్బతీసేందుకే అమెరికా ఈ దీవిని ఎంచుకుందిఇరాన్‌లో విధ్వంసం.. -పౌరుల మృతి..అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా మంగళవారం ఇరాన్‌పై వైమానిక దాడులు చేశాయి. దాడుల్లో అనేక వంతెనలు, రైల్వే మార్గాలు ధ్వంసం అయ్యాయి. ఖాషాన్ నగరంలోని యాహ్యా అబాద్ రైల్వే వంతెన కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. షహ్రియార్ నగరంలోని నివాస ప్రాంతాలపై జరిగిన దాడుల్లో తొమ్మిది మంది మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. అల్బోర్జ్ ప్రాంతంలో దాడుల్లో 18 మంది వరకు మృతిచెందారు. ఖరాజ్ నగరంలో దాడుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందిఅంతర్జాతీయ సంక్షోభం.. ఆందోళనలుపశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం వల్ల ఇంధన కొరత ఏర్పడి శ్రీలంక ప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు 320 మిలియన్ డాలర్ల రాయితీ ప్యాకేజీ ప్రకటించింది. యుద్ధ తీవ్రత పెరిగితే ఇంకా అనేక దేశాలు ఇంధన కొరత సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన మార్గం. ప్రపంచ దేశాలకు సరఫరా అయ్యే ముడిచమురులో మూడో వంతు దీని గుండానే రవాణా అవుతుంది. అమెరికా సైన్యం తీసుకోబోయే సైనిక చర్యలను ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ఊపిరి బిగబట్టి గమనిస్తున్నాయిఅణు దాడుల వార్తల్లో నిజం లేదు!ఇరాన్‌పై తాము అణు దాడులు చేయబోతున్నామన్నామనేవి, కేవలం వదంతులు మాత్రమేనని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. తమ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల తమ అమ్ములపొదిలో ఎన్నో రకాల ఆయుధాలు ఉన్నాయని, వాటిని ప్రయోగించడానికి వెనుకాడమన్నది వాస్తవమేనని, కానీ.. వ్యాఖ్యలకు అర్థం అణు బాంబుల ప్రయోగం కాదని తేల్చిప్పింది. ఇరాన్ విషయంలో అణు బాంబుల ప్రయోగమనే ఆలోచనే అమెరికాకు లేదని స్పష్టం చేసింది48 గంటలు బయటకు రావొద్దు: ఇండియన్ ఎంబసిఅమెరికా హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం భారతీయులకు కీలక సూచనలిచ్చింది. 48 గంటల పాటు భారతీయులందరూ ఇళ్లలోనే ఉండాలని, ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేసింది. విద్యుత్ ప్లాంట్లు, సైనిక స్థావరాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. భారీ భవన సముదాయాల్లో ఉన్నవారు వెంటనే, సాధారణ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించిందిఏదైనా ప్రయాణం చేయాల్సి వస్తే, తప్పకుండా రాయబార కార్యాలయం అనుమతి తీసుకోవాలని కోరింది. అత్యవసర సాయం కోసం ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచింది. అధికారిక వెబ్‌సైట్లలో ఎప్పటికప్పుడు సమాచారం అప్‌డేట్ చేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం ఇరాన్‌లో సుమారు 8 వేల మంది భారతీయులు ఉన్నారు. వీరిలో 1,862 మందిని ఇప్పటికే, భారత ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించిప్రాణాలిస్తాఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ట్రంప్ హెచ్చరికలపై తీవ్ర వ్యాఖ్యలటెహ్రాన్, ఏప్రిల్ 7: 'అమెరికా విధించిన గడువుకు మేం తలొగ్గం. ఒక్క అడు గైనా వెనక్కి తగ్గం. లొంగిపోయే ప్రసక్తే లేదు. మా ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఎంతవరకైనా వెళతాం. 1.4 కోట్ల ఇరానీయన్లు ప్రాణత్యాగానికి సిద్ధంగా ఉన్నారు. విద్యుత్ కేంద్రాలు, ముఖ్యమైన మౌలిక సదుపాయాల వద్ద మా పౌరులు మానవహారాలు చేపడతారు' అంటూ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారుతాము ఇప్పటి వరకు ఎంతో సహనంతో ఉన్నామని, ఇకపై ఉండబోమవని తేల్చిచెప్పారు. ఇరాన్ నాగరికతను అంతం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల తర్వాత మసౌద్ ఈ మేరకు 'ఎక్స్' వేదికగా భావోద్వేగ పూరిత పోస్ట్ పెట్టారు. ఒక దేశ నాగరికతను అంతం చేసి, తిరిగి రాతి యుగానికి పంపిస్తామని ఒక దేశాధినేత ప్రకటించడం దారుణ మని, ఆ ప్రకటన యుద్ధ నేరం కిందకు వస్తుందని అభ్యంతరం వ్యక్తం చేశారనేరగాళ్ల ముందు మోకరిల్లేవారు, అప్పు డు కాకపో యినా భవిష్యత్తులో మూల్యం చెల్లించు కుంటారని, అది చరిత్ర అనేకసార్లు రుజువు చేసిందన్నారు. తమది యుద్ధోన్మాదం కాదని, కేవలం ఆత్మగౌరవ పోరాటమేనని స్పష్టంచేశారు. అమాయక బాలలను పొట్టన పెట్టుకున్న అమెరికా బాగుపడదని, ఆ దేశ ప్రతిష్ఠ ఇకపై దారుణంగా దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. ఇకపై అమెరికాతో ఇరాన్‌కు ఎలాంటి చర్చలు ఉండవని ప్రకటిం చారు. అన్నిరకాల దౌత్యపరమైన మార్గాలనూ మూసివేస్తున్నట్లు స్పష్టం చేశా రు. మధ్యవర్తిత్వం వహించే దేశాలన్నీ ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.దేశమంతటా ఉత్కంఠ.. ఆందోళతాజా ఉద్రిక్తతలతో టర్కీ, జపాన్, ఈజిప్ట్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు విఫలమైనట్లే అనేది స్పష్టమవతున్నది. అమెరికా విధిస్తున్న డెడ్ లైన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇరాన్ ప్రజలంతా ప్రాణాలను అరచేతిలో పెట్టుకున్నారు. ఎవరు ఉన్న చోట వారు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఒకవైపు దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రజల్లో ధైర్యం నింపేందుకు అనేక ప్రకటన విడుదల చేస్తున్నారు. అవి కొంతవరకూ ఊరటనిస్తున్నాయి. విద్యుత్ కేంద్రాలు, ముఖ్యమైన మౌలిక సదుపాయాలను కాపాడుకునేందుకు, ఆయా చోట్ల ప్రజలు మానవహారాలుగా ఏర్పడాలని మసౌద్ పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు దేశనలుమూలల నుంచీ మద్దతు లభించిందిఅపస్మారక స్థితిలో సుప్రీం కమాండర్ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మజ్తబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితిపై అంతర్జాతీయ మీడియాలో విస్తృతమైన కథనాలు ప్రసారమవుతున్నాయి. ఆయన అపస్మారక స్థితిలో ఉన్నారని, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారనేది కథనాల సారాంశం. ఇరాన్ పవిత్ర నగరమైన కోమ్‌లో చికిత్స పొందుతున్నారని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి.

## అమరావతికి ప్రత్యేక పోలీసు వ్యవస్థ

నోటిఫికేషన్‌లో ప్రభు త్వం పేర్కొంది. అక్రమాలు, అవినీతి, అనధికారిక నిర్మాణాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా ఈ వ్యవస్థ ఉండాలని సూచించింది. మొత్తంగా ఆసక్తి వ్యక్తీకరణ టెం డర్లలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే రాజధానిని భవిష్యత్‌లో స్వయంపాలిత ప్రాంతంగా మార్చేలా నిబంధనల రూపకల్పనకు ప్రభుత్వం సిద్ధమైందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆర్థిక వనరుల నిర్వహ ణ, యూజర్‌ఛార్జీలు, డెవలప్‌మెంట్ ఛార్జీల వసూలుకు ప్రత్యేక నిబంధనలు రూపొందించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో విజయవాడ లాంటి కార్పొరేషన్లలో యూ జర్ ఛార్జీల వసూలుకు సిబ్బంది నియమించగా, పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చింది. ఇప్పుడు కొత్తగా రాజధానికోసం ఒక వ్యవస్థనే ఏర్పాటు చేయాలని నిర్ణయించడం చర్చనీయాంశమైంది. మొత్తం పరిపాలన కోసం ఒక అపెక్స్‌బాడీ ఏర్పాటుకు వీలుగా ప్రస్తుతంపట్టణాభివృద్ధిశాఖ చట్టాల్లో మార్పులు చేయనున్నారు. అందులోనూ మెట్రోపాలిటన్ ప్లానింగు వర్తిస్తుందా లేదా అనేది కూడా పరిశీలించనున్నారు. అమరావతిని ప్రత్యేక జిల్లాగా ప్రతి పాదిస్తే భూఆదాయ వివరాలను ఎలా ఉండాలనే అంశాన్ని కూడా చేర్చాలని, యంత్రాంగం విధులనూ నిర్దేశించేలా ప్లాను ఉండాలని పేర్కొన్నారు. రాజధాని, ఇతర పరిపాలనా సంస్థల మధ్య సమన్వ యం ఎలా ఉండాలనేది, రక్షణ చర్యలను సూచించా లని పేర్కొ న్నారు. అమ రావతిలో సమగ్ర పరిపాలన సౌలభ్యం కోసం భవిష్య త్‌లో మెట్రో పాలిటన్, నగరం, జోన్, క్లస్టర్ స్థాయిల్లో ప్రత్యేక ప్లాను చేయాలని సూచిం చారు. అపెక్స్ బాడీ నేరుగా నిధులు సమీకరించుకునేం దుకు అధికారాలు కల్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లలో పేర్కొన్నారు.

## పినరయి గాడ్‌ఫాదర్ మోదీ!

మొదటి పేజీ తరువాయి

ఒప్పందాలున్నాయని, దీనిలో భాగంగానే విజయన్‌పై ఉన్న కేసుల గురించి కేంద్రం నోరుమెదపడం లేదని చెప్పు కొచ్చారు.రేవంత్‌రెడ్డి మంగళవారం కేరళంలోని పలుచోట్ల యూడీఎఫ్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎంతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదంటూ విజయన్ విడుదల చేసిన లేఖపై రేవంత్ స్పందించారు. విజయన్‌కు రోల్‌మోడల్స్ దిగ్గజ వామపక్ష నేతలు జ్యోతిబసు, సోమనాథ్ ఛటర్జీ కాదని, మోదీ, అమిత్‌షానే ఆయనకు రోల్‌మోడల్స్ అని ఎద్దేవా చేశారుకేరళం ప్రభుత్వ పనితీరుపై తాను గౌర వంగా, హుందాగా స్పందించాలని అనుకున్నానని, కానీ.. విజయన్ తెలంగాణ ప్రభుత్వంపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం కలచివేసిందని చెప్పుకొచ్చారు. 'నా ప్రత్యర్థులపై ఆవేశపూ రితంగా, తొందరపాటు వ్యాఖ్యలు చేయను. విజయన్ తెలంగాణ వచ్చినప్పుడు, ఒక అతిథికి ఇవ్వాల్సిన గౌరవ మర్యాదలిస్తాను' అని వ్యాఖ్యానించారుతెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితులగురించి అవాస్తవాలు ప్రచారం చేశారని, ఆయన చూపిన గణాంకాలు నీతి ఆయోగ్ ఎస్డీజీ 2023-24 నాటివని, అప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాలేదని స్పష్టం చేశారు. తమ ప్రజా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకున్నందున, ఈ మధ్య కాలంలో తమ పనితీరును విజయన్ అంచనా వేస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారుపేదరికాన్ని నిర్మూలించారా..? 2025, చివరి నాటికి తీవ్ర పేదరికాన్ని (ఎక్స్‌ట్రీమ్ పావర్టీ) పూర్తిగా నిర్మూలించిన మొదటి రాష్ట్రంగా కేరళం నిలవనుందని మీరు ట్వీట్ చేశారని కేరళం సీఎం విజయన్‌కు రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఇది 2026, ఏప్రిల్ నెల, కానీ మీరు రాసిన లేఖలో 64,006 కుటుంబాలు ఇప్పటికీ పథకాలను పొందుతున్నాయని పేర్కొన్నందున.. మీరు పేదరికాన్ని నిర్మూలించారా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 2025, నవంబర్ 1వ తేదీ నాటి మీ ప్రకటన ఎందుకు ఆచరణలోకి రాలేదని విజయన్ ను సీఎం ప్రశ్నించారునీతి ఆయోగ్ అవినీతి ర్యాంకింగ్‌లను తాను గౌరవిస్తానని సీఎం తెలిపారు. విజయన్ ప్రకటించుకున్నట్లు కేరళం ప్రభు త్వం స్వచ్ఛమైనదైతే బంగారం స్మగ్లింగ్ వ్యవహారంలో విచారణ అధికారులు, సీఎం కా ర్యాలయంలో ఎలా కీలక ఆధారాలు గుర్తించారని ప్రశ్నించారు. అయినప్పటికీ ఆ కేసు ఎందుకు అపరిష్కృతంగా మిగిలిపోయిందని, శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి 4.5కిలోల బంగారం అక్రమ తరలింపు ఆరోపణలకు ఎందుకు జవాబు చెప్పడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ దార్శనికతతో ముందుకు..తెలంగాణలో తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్- 2047 దార్శనికతతో ముందుకు వెళ్తుతోందని సీఎం తెలిపారు. హైదరాబాద్ సమీపంలో ఫ్యూచర్ సిటీ, జహీరాబాద్‌లో జాతీయ పారిశ్రామిక కారిడార్ నిర్మించి, రాష్ట్రాన్ని దశాబ్దంలోనే ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## యుద్ధం వద్దు ...శాంతి ముద్దు

చీపురుపల్లి , అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి - ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ ప్రజాసంఘాల ఐక్య వేదిక చీపురుపల్లి గరివిడి మండలాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ మంగళవారం స్థానిక మూడురోడ్ల కూడలి వద్ద నిర్వహించారు. యుద్ధం వద్దు - శాంతి ముద్దు, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అనే నినాదాలతో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచంపైన డాలర్ ఆధిపత్యం తగ్గుతుందన్న భయంతో అమెరికా ప్రపంచ దేశాలపై దాడులకు తెగబడుతుందని విమర్శించారు. వెనుజుల దేశ అధ్యక్షుడను కిడ్నప్ చెయ్యడం, ఇరాన్ పై యుద్ధం ప్రకటించి ఆ దేశ సుప్రీం లీడర్ ని హతమార్చడం, అదే దేశంలో అమ్మాయిల ప్రాథమిక పాఠశాల పై బాంబు దాడి కారణంగా 170 మంది పసిపిల్లలు మరణనికి కారమయ్యారన్నారు.

### 6వేల మందితో

## 22న భారీ కోలాటం ప్రదర్శన

**మ్యా బుక్ ఆఫ్ రికార్డులో స్థానంకు సన్నాహాలు**

**రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 07: గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ నెల 22వ తేదీన భారీ స్థాయిలో కోలాట ప్రదర్శనను నిర్వహించనున్నట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. మంగళవారం సాలూరు డంపింగ్ యార్డు వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ మన్యం కోలాటం నిర్వహణపై మీడియాతో మాట్లాడారు. ఈ సందర్బంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు 108 సూర్య నమస్కారాలు చేసిన రికార్డు స్ఫూర్తితో, ఇప్పుడు మన జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కోలాటం అనేది మన పూర్వీకుల నుంచి, ముఖ్యంగా గిరిజన తెగల నుంచి వస్తున్న పురాతన నృత్య కళ అని, దీనిని ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతిని కాపాడుకోవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. కోలాటం ఆడటం వల్ల విద్యార్థులకు శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు. సాధారణంగా 20 నుండి 40 మందితో చేసే కోలాటాన్ని, ఈసారి వేల మంది విద్యార్థులతో ప్రదర్శించి ఒక కొత్త రికార్డును సృష్టించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కోలాటంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు ఇందులో భాగస్వాములు అవుతారని, ఆసక్తి గల వారు ఐటీడీఏ కార్యాలయం లేదా కలెక్టర్ కార్యాలయంలో గాని తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు అవసరమైతే నిపుణులచే ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వబడుతుందని, పరీక్షలు ముగిసిన తర్వాత సెలవుల్లో విద్యార్థులకు ఇదొక మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. జిల్లా పేరును జాతీయ స్థాయిలో నిలిపే ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని మంత్రి కోరారు.రాష్ట్రంలోనే మన్యం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంచేందుకు ప్రతి శనివారం పాఠశాలల్లో 'మన్యం డాన్స్' పేరుతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి స్నేహపూర్వక వాతావరణంలో డాన్స్ చేయడం వలన విద్యార్థులు ఉత్సాహంగా ఉండటమే కాకుండా మన సంస్కృతిపై అవగాహన పెంచుకుంటున్నారని కలెక్టర్ వివరించారు. అలాగే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఆనందలహరి కార్యక్రమం దోహదపడుతోందని, దీనిని నీతి ఆయోగ్ సైతం గుర్తించడం మన జిల్లాకు గర్వకారణం అని కలెక్టర్ గుర్తుచేశారు. ఈ నెల 22వ తేదీన జిల్లావ్యాప్తంగా సుమారు 6వేల మంది విద్యార్థులు, మహిళలు, యువతతో భారీ స్థాయిలో కోలాట ప్రదర్శన నిర్వహించి, 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం ఇప్పటికే సాంస్కృతిక రంగంలో మన్యం జిల్లాకు మంచి పేరు ఉందని, ఈ కార్యక్రమంతో జిల్లా కీర్తిని విశ్వవ్యాప్తం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మన్యం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రాథమికంగా 6వేల మందితో భారీ కోలాటం ప్రదర్శనకు ఏర్పాట్లు చేశామని, అయితే ప్రజల నుంచి వస్తున్న స్పందనకు అనుగుణంగా మంత్రి గారి ఆలోచన మేరకు ఔత్సాహికులందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలుకుతున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

## సీతంలో ద్వారకా సీ ఫుడ్స్ వారిచే ప్రాంగణ నియామకాలు




విజయనగరం: (ప్రజాస్వామ్యం)

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలో "ద్వారకా సీ ఫుడ్స్" వారిచే ఎమ్. బి. ఏ మరియు బి. బి. ఏ విద్యార్థులకు ఆన్లైన్ విధానంలో ప్రాంగణ నియామకాలు జరిగాయి. ఈ నియామకాలలో 20 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్టు ఆ సంస్థ తెలియజేసిందిద్వారకా సీ ఫుడ్స్ సంస్థ ప్రకాశం జిల్లాలోని బట్లమాచవరం ప్రాంతంలో ఉంది. నాణ్యమైన సముద్ర ఆహారాన్ని ప్రపంచ మార్కెట్లకు సరఫరా చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అమెరికా, జపాన్, చైనా వంటి అంతర్జాతీయ మార్కెట్లకు ఇప్పటివరకు 800కిపైగా షిప్‌మెంట్లు విజయ వంతంగా ఈ సంస్థ నిర్వహించింది కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే మా ప్రాధాన్యత అని 'ద్వారకా సీ ఫుడ్స్' సంస్థలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పరిశ్రమలకు మరియు విద్యాసంస్థలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్లు, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపక బృందం పాల్గొని ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మే 1 నుండి హౌసింగ్ సెన్సస్

**ఏప్రిల్ 16 నుండి 30 వరకు 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'కు అవకాశం**

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 7 : మే 1 నుండి మే 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ (గృహ గణన) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. జనగణనలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు ప్రభుత్వం స్వీయ గణన సదుపాయాన్ని ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజలు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్ లైన్ లో అనే పోర్టల్ లో తన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి నమోదు చేసుకునే అవ కాశం కల్పించబడిందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ 15 రోజుల పాటు అందుబాటులో ఉంటుందని, ఈ కాలంలో ప్రతి కుటుంబం తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి అవసర మైన సమాచారాన్ని సులభంగా నమోదు చేయవచ్చని, పోర్టల్ లో ఇంగ్లీష్, హిందీతో పాటు అనేక ప్రాంతీయ భాషలు అందు బాటులో ఉంటాయన్నారు. అందువల్ల ప్రజలు తమకు సౌకర్యమైన భాషలో వివరాలు నమోదు చేసుకోవచ్చని వివరించారు. స్వయంగా వివరాలు నమోదు చేయడం వల్ల సమాచారం మరింత ఖచ్చితంగా ఉండటమే కాకుండా సమయం ఆదా అవుతుందని అన్నారు.ఎల్ఫ్ ఎన్యుమరేషన్ చేసిన తర్వాత ఒక రిఫరెన్స్ ఐడి ఇవ్వబడుతుందని, దీనిని భవిష్యత్తులో అవసరమైనప్పుడు ఎన్యూమరేటర్ కి చూపించవచ్చని చెప్పారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేయని కుటుంబాలను ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి నమోదు చేస్తారని చెప్పారు. కావున ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ నందు సరైన వివరాలు నమోదు చేసి జనగణన కార్యక్రమానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. జనగణన దేశాభివృద్ధికి ముఖ్యమైన ఆధారమని, అందుకే ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# స్వామి గ్యాస్ ఏజెన్సీ ఆకస్మిక తనిఖీ

**వినియోగదారులకు గ్యాస్ నిరంతర సరఫరాకు ఆదేశం - జె.సి - సేధు మాధవన్**

ప్రజాస్వామ్యం /విజయనగరం: వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.



సేధు మాధవన్ మంగళవారం స్వామి గ్యాస్ ఏజెన్సీని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఇటీవల ఏజెన్సీ మూతపడటంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడి వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే పరిస్థితుల నేపథ్యంలో, జెసి ఆకస్మిక తనిఖీ చేసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, అందుబాటులో ఉన్న సిలిండర్లను భౌతికంగా సరి చూసారు.గత నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కొన్ని కారణాల వల్ల డీలర్ షాపు తెరవకపోవడం వలన సరఫరా వ్యవస్థలో అంతరాయం ఏర్పడినట్లు జే.సీ గుర్తించారు. దీనిపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ, సమస్య పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారుఅదేవిధంగా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) అధికారులతో సంప్రదించి, అదనపు గ్యాస్ సిలిండర్లు



తక్షణం అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన నిధులను చెల్లించాలని డీలర్‌ను ఆదేశించారు. గ్యాస్ కొరకు వినియోగదారులు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ప్రతి వినియోగదారుడి ఇంటికే డోర్ డెలివరీ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారువినియోగదారుల సౌకర్యం మరియు నిరంతర సరఫరా ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్న జేసీ, ఏజెన్సీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారుఈ తనిఖీలలో జేసీతో పాటు సీఎస్‌డీటీ ఏ. రామారావు పాల్గొన్నారు.

# బెట్టింగులతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**--- ఉన్నత చదువులు చదివి యువత తమ కుటుంబం ,సమాజాభివృద్ధి లో కీలక భూమిక పోషించాలి -ఎస్.ఐ - యు.మహేష్**





ప్రజాస్వామ్యం/ బొండపల్లి,(గజపతినగరం) :

జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు బొండపల్లి మండలంలోని యువతకు బెట్టింగ్ ల వల్ల కలిగే కష్ట నష్టాలను వివరించి తెలియజేయడం జరిగిందని, యువత సెల్ ఫోన్ లో బెట్టింగ్ యాప్ లు ఉన్నాయేమో తనిఖీ చేసి యాప్లను తొలగించడం జరిగిందని ఎస్.ఐ యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్.ఐ యు.మహేష్ మాట్లాడుతూ బెట్టింగులతో యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ఐ.పి.ఎల్ బెట్టింగ్ ,ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడినా , ప్రోత్సహించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ యు.మహేష్ హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగు అనేది ఊబి లాంటిదని, ఊబిలోకి దిగితే ఎంతటి ప్రాణహాని ఉంటుందో, క్రికెట్ బెట్టింగ్ కూడా జీవితాలను, చివరకు ప్రాణాలను హరిస్తుందని ఎస్సై యు.మహేష్ హెచ్చరించారు. ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని , జైలు శిక్షలు కూడా తప్పవఎస్.ఐ యు .మహేష్ హెచ్చరించారు. యువత బెట్టింగుల జోలికి వెళ్లకుండా, ఉన్నత విద్యను అభ్యసించి తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు .తద్వారా తమ కుటుంబము, సమాజాభివృద్ధికి దోహదం చేసిన వాళ్ళవుతారని ఎస్యు.మహేష్ యువతకు హితవు పలికారుబెట్టింగ్ యాపులను మొబైల్లో తనిఖీ చేసి, తొలగించే కార్యక్రమంలో ఎస్.ఐ యు మహేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైరింగ్ సెంటర్ ట్రాక్టర్ పంపిణీ

**మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**




ప్రజాస్వామ్యం/ మక్కువ ఏప్రిల్: 7 చెముడు CHC గ్రామ సంఘం ఓబి సభ్యులకు ట్రాక్టర్ ను అందజేసిన మంత్రి సంధ్యారాణి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతచిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాలు అందుబాటు ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన మంత్రివర్యులు.రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్టమర్ హైరింగ్ సెంటర్ప్రతి మండలానికి ఒక జఎజ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వంద్వారా రూ.15 లక్షలతో ట్రాక్టర్ మరియు వ్యవసాయ పరికరాలుపవర్ స్ప్రేయర్, వీడర్, టార్పాలిన్ వంటి ఉపకరణాలు అందుబాటులో ఉంటాయని తెలిపారువ్యవసాయ ఖర్చులు తగ్గించి రైతులకు లాభాలు పెంచే లక్ష్యప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**ఎంఐఎంఎస్‌లో అవగాహన కార్యక్రమం**




నెల్లిమర్ల: (ప్రజాస్వామ్యం) నెల్లిమర్లలోని మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో కమ్యూనిటీ మెడిసిన్ విభా గం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం -- 2026ను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్‌కు అనుగుణంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టారు.సందర్భంగా ఎంఐఎంఎస్ నుంచి వేణుగోపాలపురం గ్రామం వరకు వాక్‌థాన్ నిర్వహించారు. ఈ వాక్‌థాన్‌లో సుమారు 100 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పాల్గొని ఆరోగ్యంపై అవగాహన కలిగించే నినాదాలను గట్టిగా వినిపించారు. "ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం -- మన హక్కు", "ఆరోగ్యమే మహాభాగ్యం", "నిరోధమే ఉత్తమ వైద్యం" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారుఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవల ప్రాముఖ్యత, నిరోధక వైద్యం, శుభ్రత మరియు సమతుల్య ఆహారం అవసరాన్ని తెలియజేశారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వైద్యులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనందరికీ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకునే అవకాశం. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి మనమందరం కలిసి కృషి చేయాలి" అని తెలిపారుఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల మేనేజ్‌మెంట్, డీన్ గారు, డైరెక్టర్ గారికి కమ్యూనిటీ మెడిసిన్ విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

### ప్రశ్నించే మీడియా

## సంస్థలపై దాడులా...?

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఫైర్**



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం హైదరాబాద్ లో ఉన్న ఏబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసిపీ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు కలసి వెళ్లి దాడులు చేయడం మీడియా సంస్థలకు ఉండే హక్కులను కాలరాయడమేనని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉండే ప్రజలను ఎంత భయబ్రాంతులకు గురిచేసారో చెప్పడానికి నిదర్శనమే మీకు వచ్చిన 11 అసెంబ్లీ సీట్లు అని అన్నారు. అధికారం పోయినా ఇంకా మీలో బుద్ధి రాలేదని, అహం పోలేదని, కర్కస మనస్తత్వం తొలగిపోలేదని అన్నారు. అమరావతికి చట్టభద్దత కల్పిస్తూ పార్లమెంట్ మరియు రాజ్యసభలో ఆమోదం పొందడంతో వైసిపీ నాయకుల పిచ్చి పరాకాష్టకు చేరిందని అన్నారు. గత వారం రోజులుగా ఆంధ్రజ్యోతి మీడియా వేదికగా చర్చిస్తున్న అమరావతి రాజదాని వార్తల నుండి ప్రజల మైండ్ ను దారి మళ్ళించడానికే మీడియాపై దాడులు చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి చౌకబారు దాడులు, పనికిమాలిన రాజకీయాలు మానుకోవాలని అన్నారు.

# రూ. 490 కోట్లతో సాలూరు నియోజకవర్గ అభివృద్ధి

**సాలూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నిలుపుతాం**

**చెత్త నుండి సంపద' సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి వెల్లడి**

పజాస్వామ్యం/సాలూరు, ఏప్రిల్ 7 : సాలూరు నియోజకవర్గాన్ని రూ. 490 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్ లో నిధులు కేటాయించారని ఆమె గుర్తుచేశారు. ఆ నిధులతో నియోజక వర్గంలోని మొత్తం అన్ని పనులను చేసుకుంటూ ముందుకు వెళతామని పేర్కొన్నారు. సాలూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసే దిశలో అందరూ కలిసి ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాదిద్దామని, ఇందుకోసం ఇతర పార్టీలను కూడా ఆహ్వానిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.అత్యాధునిక మిషనరీ ద్వారా తడి, పొడి చెత్తను వేరుచేసే యంత్రాన్ని స్విచ్ ఆన్ చేసి మంత్రి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డితో కలిసి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. సాలూరు మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న చెత్త వేరుచేసే ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన టన్నుల కొద్దీ చెత్తను శాస్త్రీయంగా నిర్మూలించి, మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రస్తుత ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతుందని మంత్రివర్యులు స్పష్టం చేశారు.శాస్త్రీయంగా చెత్త సేకరణ - విభజన: రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన మేరకు చెత్త నుండి సంపద' సృష్టించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని అన్నారు. గత ఐదేళ్లలో పక్కన పడేసిన టన్నుల కొద్దీ చెత్తను ఇప్పుడు అత్యాధునిక మిషనరీ ద్వారా తడి, పొడి చెత్తగా విడదీస్తున్నామని, ఇందులో నుంచి ప్లాస్టిక్‌ను వైజాగ్ తరలిస్తున్నామని, మట్టిని ల్యాండ్ ఫిలింగ్ కోసం వినియోగిస్తున్నామని తెలిపారు.సాలూరు మున్సిపాలిటీ పూర్వవైభవం :? ఒకప్పుడు సాలూరు మున్సిపాలిటీ చెత్త నిర్వహణలో ఆదర్శంగా ఉండేదని, గతంలో ఇక్కడి డంపింగ్ యార్డ్‌లోనే మున్సిపల్ కమిషనర్ తన కుమార్తెల వివాహం జరిపించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారని గుర్తు చేశారు. అంతేకాకుండా సాలూరు మునిసిపాలిటీ గతంలో ఎన్నో అవార్డులను సొంతం చేసుకుందని అన్నారు. గత ఐదేళ్లుగా ఈ వ్యవస్థను అస్సలు పట్టించుకోకుండా శిథిలావస్థకు చేర్చారని, ఇప్పుడు మంత్రి నారాయణ గారి సహకారంతో మళ్లీ గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు.ప్రతి మున్సిపాలిటీకి అత్యాధునిక యంత్రాలు : ?రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో చెత్తను ఎప్పటికప్పుడు క్లియర్ చేసేందుకు భారీ యంత్రాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, ఈ యంత్రాలు అందుబాటులోకి వస్తే ఉదయం సేకరించిన చెత్త మధ్యాహ్నానికల్లా వేరు చేయబడి, ఊరంతా పరిశుభ్రంగా గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. దీని వలన పారిశుధ్య కార్మికులకు కొంత శ్రమ తగ్గుతుందని అన్నారు. అనంతరం చెత్తను సేకరించే డబ్బాలను మంత్రి పంపిణీ చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేస్తున్న పనులను ఆర్భాటం అని, స్టంట్ అని అనడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గత 18 ఏళ్లుగా ఏమీ చేయని వారు, ఇప్పుడు మేము చేస్తుంటే భరించలేక మాట్లాడుతున్నారని, రేపు సాలూరు నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను కూడా తామే కట్టామని చెప్పుకున్నా ఆశ్చర్యం లేదని ప్రతిపక్షాన్ని విమర్శించారు. ఎన్ని అవంతరాలు వచ్చినా ?మున్సిపల్ కమిషనర్, కలెక్టర్, మరియు ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సాలూరును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని, ప్రజల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ ప్రత్యేక అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, కమిషనర్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## జోనల్ కార్యాలయం వద్ద మహిళా పారిశుధ్య కార్మికులకు ముగ్గుల పోటీలు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం స్వచ్ఛ సర్వేక్షన్ 2025 - 26 కార్యక్రమం లో భాగం గా భీమునిపట్నం జోనల్ కార్యాలయం వద్ద మహిళా పారిశుధ్య కార్మికులకు ముగ్గులపోటి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహిళా పారిశుధ్య కార్మికులు ఆసక్తి గా పాల్గొని స్వచ్ భారత్, స్వచ్ సర్వేక్షన్, జీవిఎంసీ అనే వివిధ రకాల నినాదాలతో ఆకర్షణీయం గా ముగ్గులు వేయటం జరిగింది. పోటీలో పాల్గొన్న కార్మికులను జోనల్ కమిషనర్ ఎం.విజయ్ కుమార్ అభినందిస్తూ మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. అనంతరం గొల్ల వీధి లో హోమ్ కంపోస్టింగ్ చేస్తున్న ఎం.సరస్వతి అనే మహిళను కలిసి ఆమె ఇంటి వద్ద ఏవిధంగా హోమ్ కంపోస్టింగ్ చేస్తుందో తెలుసుకొని ఆమెను అభినందించారు. అందరు ఇదే విధంగా ఇంటి వద్ద వ్యర్థాలను వేరు చేసి తడి చెత్తను ఉపయోగించి ఇంటి వద్దనే కంపోస్ట్ తయారు చేసుకోవాలని తెలియజేశారు.

# మెనూ పాటించకపోతే కఠిన చర్యలు

**విద్యార్థుల విద్యా ప్రమాణాలు స్వయంగా పరిశీలన**

**పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం**

**సాలూరు మునిసిపల్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ**

ప్రజాస్వామ్యం /సాలూరు, ఏప్రిల్ 07 : విద్యార్థులకు అందించే ఆహారం రుచిగా, పోషకవిలువలు కలిగి నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అక్షరాలా అమలు చేయాలని,ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా లేదా నాణ్యత లోపించినా సంబంధిత అధికారులపై, ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం సాలూరు పట్టణంలోని మునిసిపల్ హైస్కూల్‌ను జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ ప్రత్యేక అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని విద్యా సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు 'ముస్తాబు' కార్యక్రమ పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును స్వయంగా పర్యవేక్షించిన ఆయన వంటశాలలను సందర్శించి, భోజనం తయారీలో వాడుతున్న వస్తువుల నాణ్యతను, పరిశుభ్రతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందో లేదో ఆరా తీశారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులకు అందించే ఆహారం రుచిగా ఉన్నదీ, లేనిదీ విద్యార్థులను అడిగి






తెలుసుకున్నారు. భోజన సమయంలో విద్యార్థుల వద్దకు వెళ్ళి, వారితో కలిసి మాట్లాడారు. విద్యార్థుల చేతులను శుభ్రంగా కడుక్కోవడం, క్రమశిక్షణ వంటి అంశాలపై ఆరా తీస్తూ, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించే గోడ చిత్రాలను పరిశీలించారు. ఎల్లపుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరిచేరవని, అందుకే ముస్తాబు కార్యక్రమం తీసుకువచ్చామన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అని, ముస్తాబు అమలును పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి, వారికి అందుతున్న బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ బోర్డుల ద్వారా సైన్స్ వంటి పాఠ్యాంశాలను బోధించే విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల విజ్ఞాన స్థాయిని పరీక్షించారు. పలువురు విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి ప్రతిస్పందనను గమనించారు. ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం కావాలని దిశా నిర్దేశం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాఠశాల రికార్డులను, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. విద్యార్థుల చేతులను పరిశీలించి, మెనూ అమలు పట్ల ఆరా తీశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతం "పరిణామ"లో వెల్లివిరిసిన యువత కళాత్మక నైపుణ్యం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం ప్రస్తుత తరం యువత నిరంతరం మొబైల్ స్క్రీన్‌లకు, సోషల్ మీడియా రీల్స్‌కే పరిమితమవుతున్నారనే అభిప్రాయం ఉన్న ఈ రోజుల్లో క్లాసికల్ ఆర్ట్స్ (శాస్త్రీయ కళల) పట్ల తమకున్న మక్కువను గీతం విద్యార్థులు చాటిచెప్పారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ కు అనుబంధంగా గల ఫైన్ ఆండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం మంగళవారం నిర్వహించిన "పరిణామ" వేడుకతో క్యాంపస్ అంతా సృజనాత్మకతతో కళకళలాడింది. ఈ కార్యక్రమం డిజిటల్ ప్రపంచం నుండి లలిత కళల ప్రపంచానికి ఒక అద్భుతమైన ప్రయాణంలా సాగింది. టీనేజ్ దాటిన యువ హృదయాలు సాంప్రదాయ కళారూపాల్లో తమకున్న ప్రావీణ్యాన్ని ప్రదర్శించాయి. చిత్రకళా ప్రదర్శనతో పాటు సాంస్కృతిక నృత్యాలు, శాస్త్రీయ సంగీతం మరియు మృదంగ లయ విన్యాసంతో అలరించారు. విద్యార్థులు తమ



అంతర్గత ఆలోచనలను కాన్వాస్ పై రంగులతో అద్భుతంగా చిత్రించి, ఆత్మప్రకటనకు కళ ఒక శక్తివంతమైన మాధ్యమమని నిరూపించారు. అలాగే శాస్త్రీయ సంగీత ప్రదర్శనలతో ప్రేక్షకులు మంత్రముగ్దులను చేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించి లయబద్ధమైన అడుగులతో నృత్య కళాకారులు చేసిన ప్రదర్శన అందరినీ అలరించింది. గీతంలో సైన్స్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు కేవలం తరగతి గదులకు, ల్యాబ్‌లకు పరిమితం కాకుండా తమకు నచ్చిన సంగీతం, నృత్యం లేదా పెయింటింగ్‌ను "మైనర్" సబ్జెక్టుగా ఎంచుకునే వెసులుబాటు ఉంది. ఇది విద్యార్థుల ఆలోచనా దృక్పథాన్ని మరింత విస్తృతం చేస్తోంది. కార్యక్రమాలకు హాజరైన గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌లు తమ ప్రసంగాలలో యువతకు సరైన మార్గం చూపిస్తే వారు అద్భుతాలు సృష్టించగలరనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమానికి సంధానకర్తగా డాక్టర్ ఎ.మాల్యాద వ్యవహరించారు.

**మెడ్‌టెక్ ఇన్‌క్యుబేషన్ సెంటర్ స్థాపనకు**

## గీతంతో బి.ఎఫ్.ఐ ఒప్పందం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం మరియు బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ (బిఎఫ్ఐ) సంస్థలు సంయుక్తంగా అత్యాధునిక మెడ్‌టెక్ ఇన్‌క్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి అవగాహన ఒప్పందాన్ని మంగళవారం కుదుర్చుకున్నాయి. విశాఖపట్నంలోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ఆసుపత్రి ప్రాంగణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వైద్య రంగ అవసరాలకు మరియు సాంకేతిక పరిష్కారాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడం తద్వారా వైద్య పరికరాల దిగుమతులపై భారతదేశం ఆదారపడటాన్ని తగ్గించడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ్యం. గీతం ప్రోవైస్ ఛాన్సలర్‌లు డాక్టర్ బి.గీతాంజలి, ప్రొఫెసర్ వై.గౌతమరావు సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ (బిఎఫ్ఐ) సలహాదారు డాక్టర్ శ్వేతా జిందాల్ అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. అంతకు ముందు బిఎఫ్ఐ నిపుణులతో సమావేశం అయిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మరియు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ వైద్య పరికరాల దిగుమతి తగ్గించి, స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా వైద్య ఖర్చులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. వైద్య రంగానికి అవసరమైన స్టార్టప్‌లతో పాటు గీతం ఫ్యాకల్టీ, విద్యార్థులు మరియు పరిశోధకులకు ఈ కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. స్వదేశీ సామర్థ్యం మేక్ ఇన్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ మరియు వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా దేశీయంగా వైద్య పరికరాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ (బిఎఫ్ఐ) సలహాదారు డాక్టర్ శ్వేతా జిందాల్ మాట్లాడుతూ గీతం సంస్థతో కలిసి పనిచేయడం వల్ల వాస్తవ వైద్య అవసరాలకు అనుగుణంగా ఆవిష్కరణలను ప్రోత్సహించే అవకాశం కలుగుతుంది అని అన్నారు. కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, మెడికల్ సూపరింటెండెట్ డాక్టర్ సత్యవరప్రసాద్, జిమ్‌సర్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ డాక్టర్ కార్తీక్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు, గీతం విడిసి నిపుణులు డాక్టర్ హైందవి, బి.రాజాకుమార్, పాటు వివిధ విభాగాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు.

**ప్రజలకు సేవలు**

## అందించడంలో జాప్యం పనికిరాదు

**రికార్డులు, హాజరు పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

**సాలూరులో సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి**



ప్రజాస్వామ్యం/?సాలూరు, ఏప్రిల్ 7 : ప్రజలకు సత్వర సేవలు అందించడమే సచివాలయం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. అటువంటి సత్వర సేవలు అందించడంలో జాప్యం వహించరాదని తేల్చిచెప్పారు. మంగళవారం సాలూరు పట్టణంలోని సచివాలయాన్ని కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ పనితీరును, సిబ్బంది హాజరును ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సచివాలయంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా మరియు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. కంప్యూటర్ రికార్డులను, ఆన్‌లైన్ సేవలను కూడా ఆయన తనిఖీ చేశారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయానికి కార్యాలయానికి రావాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం

**-ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్ పల్లి ప్రజాస్వామ్యం ఏప్రిల్ 07: బాచుపల్లిలో ఉన్న హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్ మరియు కేటీఆర్ నగర్ కాలనీల నుండి ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ర్యాలీగా వెళ్లి చాదర్ సమర్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శాండల్





షరీఫ్ ముబారక్ ఉత్సవాలకు వెళుతున్న ముస్లిం సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మన డివిజన్ లో కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండగలు కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, సమ్మద్, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, బాబాన్, గౌస్, ఖలీమ్, నాగరాజు, సాయి, మెహబూబ్, ఇర్ఫాన్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆర్డర్ విస్మరించి రోడ్ మార్జిన్ వేలం.

**అధికార్లు తప్పిదానం పాట దారుడుకు నష్టం.**

**కోర్టు ఆర్డర్ స్తలం మినహాయించి తిరిగి వేలం వేయాలి.**

భీమునిపట్నం ప్రజాస్వామ్యం తగరపువలస రోడ్ మార్జిన్ వేలం వివాదంగా మారింది. జి.వి.ఎం.సీ అధికార్లు తప్పిదం మార్కెట్ యాజమాన్యానికి వేలం పాట దారుడు కు ప్రాణ సంకటంగా మారింది. జీ.వి.ఎం.సి అధికార్లు పూర్వాపరాలు తెలుసుకుని కోర్టు ఆర్డర్ కౌన్సిల్ తీర్మానం పరిశీలించి వేలం వేసినప్పుడు కోర్టు ఆర్డర్ ప్రకారం రోడ్ మార్జిన్ మినహాయించి వేలం ప్రకటించాలి. అధికారులకు అవగాహన లోపించి మొత్తం రోడ్ మార్జిన్ వసూలుకు వేలం వేశారు.మార్కెట్ ప్రాంతంలో రోడ్ మార్జిన్ ఉందనే ఉద్దేశంతో 13 లక్షలకు పాట జరిగింది. కోర్టు ఆర్డర్ ప్రకారం మార్కెట్ ప్రాంతంలో ఎఐటియుసి ఆఫీసు నుంచి స్టైల్ లో కట్ పీస్ సెంటర్ వరకు రోడ్ మార్జిన్ అవకాశం మార్కెట్ యాజమాన్యానికి వర్తిస్తుంది. రోడ్ మార్జిన్ మొత్తం పాట వేశారు కాబట్టి మార్కెట్ రోడ్ మార్జిన్ తమకే వస్తుందని పాట దారుడు చెబుతున్నారు. ఈ విషయం రెండు వర్గాలు మధ్యన వివాదం జరుగుతోంది. అధికార్లు కోర్టు ఆర్డర్ ప్రకారం మినహాయించి తిరిగి వేలం వేసుకోవాలి. మొండిగా అధికార్లు కోర్టు ఆర్డర్ వ్యతిరేకంగా వ్యవహరిస్తే కోర్టు ధిక్కారం అవుతుంది. జీ.వి.ఎం.సీ అధికార్లు చేసిన తప్పు సరిదిద్దుకోవాలి. మార్కెట్ దగ్గిర రోడ్ మార్జిన్ విషయంలో స్పష్టత ప్రకటించాలి. మార్కెట్ దగ్గిర రోడ్ మార్జిన్ విషయంలో అధికారులు కోర్టు ద్వారా అనుమతి పొందవలసిన అవసరం ఉంది.అధికార్లు ఒక వేలం వేసినప్పుడు పూర్వాపరాలు తెలుసుకోకుండా గుడ్డిగా వేలం వేయడం పెద్ద గొడవకు దారి తీసింది. అధికార్లు కోర్టు ఆర్డర్ ప్రకారం అమలు చేస్తే తగరపువలస రోడ్ మార్జిన్ వేలం మార్కెట్ దగ్గిర రోడ్ మార్జిన్ మినహాయించి తిరిగి వేలం ప్రకటించాలి. లేదా కోర్టు ద్వారా ఆర్డర్ పొంది పాట దారుడుకు న్యాయం చేయవలసిన అవసరం ఉంది.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022